క్లుప్తంగా

దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

చిత్తూరు రూరల్: దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకుంటే సీజనల్ వ్యాధులను కట్టడి చేయవచ్చని జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసులు అన్నారు. చిత్తూరు నగరం కట్టమంచిలో శుక్రవారం ఫ్రైడే డ్రైడేను నిర్వహించారు. ఇంటింటా సర్వే చేశారు. అంటువ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ సిబ్బంది రామకృష్ణ, పీరుసాహెబ్, నారాయణ, మనోహర్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ఎస్ఈ

చిత్తూరు కార్పొరేషన్: ట్రాన్స్‌కో జిల్లా స్టోర్‌లో ఎస్ఈ కృష్ణారెడ్డి శుక్రవారం మొక్కలు నాటారు. స్టోర్‌లో ఆయుధ పూజ కార్యక్రమానికి ఆయన అతిథిగా వచ్చారు. దుర్గాదేవి చిత్రపటానికి పూజలు చేసి స్వీట్లు పంచారు. కార్యక్రమంలో డీఈ జయప్రకాష్, ఏఈ వివేకానందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అమరవీరులకు ఘననివాళి



నలిసినీలీనాను సన్మానిస్తున్న డీఎఫ్ఓలు

చిత్తూరు కార్పొరేషన్: అటవీశాఖలో పనిచేస్తూ విధి నిర్వహణ ప్రాణాలు అర్పించిన వారి త్యాగం వెలకట్టలేనిదని డీఎఫ్ఓలు చైతన్యకుమార్‌రెడ్డి, సోమశేఖర్ తెలిపారు. శుక్రవారం అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నివాళి అర్పించారు. వెస్ట్ రేంజ్ పరిధిలో విధి నిర్వహణలో అసువులు బాసిన డ్రైవర్ సతీష్ భార్య నలిసినీలీనాను సన్మానించి, బహుమతిని అందజేశారు. ఎఫ్ఆర్వో లు బాలకృష్ణారెడ్డి, థామస్, సూపరింటెండెంట్ బేగం తదితరులు పాల్గొన్నారు. ఈస్ట్ ఎఫ్ఆర్వో కార్యాలయంలో ఎఫ్ఆర్వో థామస్ ఆధ్వర్యంలో ఆయుధ పూజ నిర్వహించారు. డీఎఫ్ఓ చైతన్యకుమార్‌రెడ్డి అతిథిగా పాల్గొన్నారు.

టపాసుల పంపిణీ

చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరంలోని 47, 49వ డివిజన్ సచివాలయ ఉద్యోగులకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్, కార్పొరేటర్ జ్ఞానజగదీష్ టపాసులను పంపిణీ చేశారు. గురువారం రెండు సచివాలయాలకు వెళ్లిన ఆయన, ఇక్కడ పనిచేస్తున్న కార్యదర్శులు, మునిసిపల్ ఉద్యోగులకు టపాసులను అందజేశారు.

కర్ణాటక మద్యం సీజ్

చిత్తూరు అర్బన్: కర్ణాటక మద్యం సీజ్ చేసి, నిందితుడిని అరెస్టు చేసినట్లు ఎస్ఈబీ చిత్తూరు రూరల్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. పోలీసుల కథనం మేరకు, బంగారుపాళ్యం వద్ద సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. మొగిలి క్రాస్ వద్ద 44 కర్ణాటక మద్యం ప్యాకెట్లతో ఉన్న శేఖర్(46)ను అరెస్టు చేశారు. అనంతరం మేజిస్ట్రేట్ ఆదేశాలతో రిమాండుకు తరలించినట్లు సీఐ తెలిపారు.

యాదమరి: గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంఎస్ బాబు, చిత్తూరు: వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు





సంక్షేమ సారథికి మళ్లీ పట్టం కడదాం

చిత్తూరు రూరల్: ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న జగనన్నకు మళ్లీ పట్టం కడదామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. చిత్తూరు మండలం చెర్లోపల్లి పంచాయతీలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జెండా ఆవిష్కరించి ఎమ్మెల్యే మాట్లాడారు.

చిత్తూరు కార్పొరేషన్: నగరంలోని సత్యనారాయణపురం డివిజన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మేయర్ అముద, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడారు. ప్రజలు జగనన్న పాలనకు వంద మార్కులు, చంద్రబాబు పాలనకు సున్నా మార్కులు వేసినట్లు వెల్లడించారు. తొలుత సచివాలయంలో సంక్షేమ, అభివృద్ధి డిస్‌ప్లే బోర్డును, వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. రామ్‌నగర్‌కాలనీలో నగర పార్టీ అధ్యక్షులు జ్ఞానగదీష్, నగర సచివాలయ కన్వీనర్ కిరణ్, కార్పొరేటర్ సయ్యద్ ఇంటింటికి తిరిగి బుక్‌లెట్లను అందజేశారు.

– స్థానిక పార్టీ కార్యాలయంలో విశ్రాంత గ్రంథాలయ ఉద్యోగి, కవి రచించిన కవితోదయం పుస్తకాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆవిష్కరించారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరంలోని కైలాసపురం శ్మశాన వాటికలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ ఎస్ అముద, కమిషనర్ అరుణ శుక్రవారం ఉదయం భూమిపూజ చేశారు. అనంతరం ఆర్టీసీ వైస్ చైర్మన్ ఎంసీ.విజయానంద రెడ్డి పూజా కార్యక్రమాలు చేపట్టారు.

తవణంపల్లె: మండలంలోని చెర్లోపల్లె సచివాలయంలో మండల సచివాలయ కన్వీనర్ హరికృష్ణారెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు హరిరెడ్డి ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమబోర్డును, పార్టీ జెండాను ఆవిష్కరించారు.

హామీలన్నీ నెరవేర్చిన సీఎం

గుడిపాల: దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి చరిత్ర లిఖించారని ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి అన్నారు. చీలాపల్లె సచివాలయంలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల బోర్డును ఆయన ఆవిష్కరించారు. ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమ పథకాలపై చర్చించారు. స్థానికులతో కలిసి భోజనం చేశారు.

వైఎస్సార్ సీపీ జెండా ఎగరాలి

యాదమరి: ప్రతి గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరాలని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు అన్నారు. మండలంలోని కొనాపల్లె సచివాలయ గ్రామంలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి ఎమ్మెల్యేతోపాటు, జెడ్పీ వైస్ చైర్మన్ ధనంజయ రెడ్డి హాజరయ్యారు. పెరియంబాడి గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగుర వేసి పలువురికి స్వీట్లు పంచి పెట్టారు. గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు రాబోవు ఎన్నికలలో జగనన్నకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాత్రి అక్కడే నిద్ర చేశారు.

ఐరాల: మండలంలోని కామినాయనపల్లె సచివాలయంలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి ఇతర స్థానిక నేతలతో కలిసి సంక్షేమ పథకాల బోర్డును, వైఎస్ గేటు కూడలిలో పార్టీ జెండా ఆవిష్కరించారు .

గర్భిణి సేవలపై నిర్లక్ష్యం వద్దు



మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ ప్రభావతిదేవి

చిత్తూరు రూరల్: గర్భిణులకు అందించే సేవల్లో నిర్లక్ష్యం వద్దని డీఎంహెచ్ఓ ప్రభావతీదేవి అన్నారు. చిత్తూరు నగరం డీఎంహెచ్ఓ కార్యాలయంలో శుక్రవారం ఆశా నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. గర్భిణులను ఎప్పటికప్పుడు గుర్తించాలన్నారు. ఆశ కార్యకర్తలు కిల్కారి మొబైల్ యాప్‌లో గర్భిణి వివరాలను నమోదు చేయాలని సూచించారు. చిన్న పిల్లలను పర్యవేక్షణలో ఉంచాలని చెప్పారు. చిన్న పిల్లలల్లో వచ్చే శ్వాసకోశ వ్యాధులపై ఈ నెల 15 నుంచి 21వ తేదీ వరకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డీపీహెచ్ఎన్ఓ రేణుక ప్రభ తదితరులు పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోండి

పూతలపట్టు : నియోజకవర్గ పరిధిలోని 18 ఏళ్లు నిండినవారు తప్పక ఓటరుగా నమోదు చేయాలని ఆర్డీఓ చిన్నయ్య పిలుపునిచ్చారు. ఆయన శుక్రవారం మండలంలోని ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాలలో తహసీల్దార్, బీఎల్‌వోలకు సమీక్ష సమావేశం నిర్వహించారు.

నేడు శని త్రయోదశి పూజలు

చిత్తూరు రూరల్: చిత్తూరు నగరం సంతపేటలోని శ్రీ కళ్యాణ దక్షిణమూర్తి దేవాలయంలో శనివారం ఉదయం 7 నుంచి 11 గంటలకు శని త్రయోదశి పూజలు నిర్వహించనున్నట్లు అర్చకులు తెలిపారు. దీంతోపాటు హోమం ఉంటుందన్నారు.

అజెండా అంశాలపై చర్చ

చిత్తూరు అర్బన్: చిత్తూరు మునిసిపల్ కార్పొరేషన్ నగరపాలక స్టాండింగ్ కమిటీ సమావేశం శుక్రవారం మేయర్ ఎస్.అముద ఆధ్వర్యంలో నిర్వహించారు. కమిషనర్ అరుణ, డిప్యూటీ మేయర్ ఆర్.చంద్రశేఖర్, స్టాండింగ్ కమిటీ సభ్యులు ఆర్‌జీ.శ్రీకాంత్, బి.పూర్ణచంద్రరావు, సహదేవన్ పాల్గొన్నారు. స్టాండింగ్ కమిటీ సమావేశంలో భాగంగా అజెండా అంశాలపై చర్చించి ఆమోదించారు. చిత్తూరు కార్పొరేషన్‌లోని పలు షాపింగ్ కాంప్లెక్స్‌లో దుకాణాలకు బాడుగ చెల్లించక, ఎక్కువ మొత్తంలో బకాయి ఉన్న దుకాణాలను ఇప్పటికే సీజ్ చేశారు. వీటి బకాయిలను ఆర్‌ఆర్ యాక్ట్ ద్వారా వసూలు చేయడం, సీజ్ చేసిన దుకాణాలను బహిరంగ వేలం ద్వారా కొత్త వారికి కేటాయించడానికి కమిటీ ఆమోద ముద్ర వేసింది.

ఇంటి వద్దకే వైద్య సేవలు

ఐరాల: మండలంలోని దివిటివారిపల్లెలో శుక్రవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ 104 వాహనంలో 76 మందికి వైద్య సేవలందించారు.

గుడిపాల: మండలంలోని చీలాపల్లె గ్రామంలో శుక్రవారం వైద్యాధికారి అనూష 60 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి



బహుమతులందజేస్తున్న డాక్టర్ కరుణకుమార్

చిత్తూరు కలెక్టరేట్ : విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి డాక్టర్ కరుణకుమార్ అన్నారు. శుక్రవారం నగరంలోని ఓ కల్యాణమండపంలో ఆర్‌కే జూనియర్, డిగ్రీ కళాశాలల 17 వ ఫ్రెషర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. దీనికి హాజరైన సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ విలువలతో కూడిన విద్య ఉన్నత శిఖరాలను అధిరోహించేలా చేస్తుందన్నారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన, వివిధ పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్ రమేష్‌బాబు సీనియర్ అధ్యాపకులు శ్రీరాములు రెడ్డి, హేమకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

మెరుగైన విద్యుత్

చిత్తూరు కార్పొరేషన్: విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటామని ట్రాన్స్‌కో సీజీఎం గురవయ్య తెలిపారు. ఆయన శుక్రవారం నగరంలోని గిరింపేట, మిట్టూరు సబ్‌స్టేషన్లను పరిశీలించారు. పలు ఫీడర్లను నిర్వహణను మెరుగు పరచాలన్నారు. వ్యవసాయ సర్వీసులకు ట్రాన్స్‌ఫార్మర్లు సకాలంలో ఇస్తున్నట్లు చెప్పారు.

జాతీయ స్థాయికి ఎంపిక

ఐరాల: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి తులసీరామ్ అండర్–19 ఫెన్సింగ్ రాష్ట్రస్థాయి పాయిల్ విభాగంలో వెండి పతకం సాధించి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని శుక్రవారం హెచ్‌ఎం కోమల తెలిపారు. ఈ నెల 19 నుంచి 22వ తేదీ వరకు జమ్మూలో నిర్వహించనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని వెల్లడించారు.